# నవభూమి
## జిల్లా అనుబంధం

25 ఫిబ్రవరి,2025 మంగళవారం | పేజీలు:8

www.epaper.navabhoomi.in




### బాపట్ల జిల్లాలో ఉద్యాన పంటల సాగు
# విస్తీర్ణం పెంచాలి
**జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి**



**బాపట్ల - నవభూమి:** ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. జిల్లాలో ప్రధానంగా మిర్చి, పసుపు, అరటి కూరగాయలు, బొప్పాయి పంటలు సాగుతున్నాయన్నారు. ఇప్పటికే 50,965 ఎకరాలలో సుమారు 45 వేల మంది రైతులు ఉద్యాన పంటలను సాగు చేస్తున్నట్లు వివరించారు. తీర ప్రాంతాలలో పూల మొక్కలు విస్తారంగా సాగు అవుతున్నాయన్నారు. ప్రస్తుతం 15 రకాల పంటలు సాగు చేస్తుండగా వాటి సంఖ్య మరింత పెరగాలన్నారు. ఉద్యాన పంటలు ఎన్ని ఎకరాలలో సాగుతుంది, సొంత భూమి ఉన్న రైతుల సంఖ్య, కౌలు రైతుల సంఖ్య, భూమి వివరాలు సేకరించాల్సి ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా సచివాలయాల స్థాయిలో 4.50 లక్షల కుటుంబాలు నివాసం ఉంటున్నాయన్నారు. సమగ్ర సమాచారం కొరకు క్షేత్రస్థాయిలో ఇంటింటా సర్వే చేయాలన్నారు. ఉద్యాన పంటలు సాగు చేస్తున్న వారిని గుర్తించి, వారికి అధునాతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచాలన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకునేలా రైతులకు శిక్షణ ఇవ్వాలన్నారు. పంట దిగుబడి రాగానే వారి ఉత్పత్తులను విక్రయించుకోవడానికి మార్కెట్ సౌకర్యం కల్పించాలన్నారు. మార్కెటింగ్ శాఖ, సహకార శాఖ, డి ఆర్ డి ఏ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. హెూల్ సేల్ వ్యాపారికి రైతులను అనుసంధానించడం, ఆన్ లైన్ వ్యాపారాలపై శిక్షణ ఇప్పించాలన్నారు. ఉద్యాన పంటలు సాగు చేసే రైతులందరినీ రైతు ఉత్పత్తి సంఘాలలోకి సభ్యులుగా చేర్చాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా ఉద్యాన పంటలు సాగు చేసే ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన రైతులను గుర్తించి వారికి మెలకువలను నేర్పాలన్నారు. సంస్థాగత నిర్మాణం కొరకు అధికారులు తమ వంతు సహకారం అందించాలన్నారు. డ్వామా శాఖ అధికారులు ఉపాధి హామీ పథకం అనుసంధానంతో పంటల సాగు పెంచాలన్నారు. ఉన్నతి పథకాన్ని వారికి వర్తింప చేయాలన్నారు. పంటల సాగులో ప్రోత్సాహానికి ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలన్నిటిని వారికి వర్తింపచేయాలన్నారు. రుణాల పంపిణీతో వారికి ఆర్థిక చేయూత అందించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేలా సహకరించాలన్నారు. అంతిమంగా ఉద్యాన పంటల సాగు, ఉత్పత్తులు మరింత పెరిగేలా ప్రణాళికతో చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఉద్యాన శాఖ ఏడి జె జెన్నమ్మ, డ్వామా పీడీ విజయలక్ష్మి, డిఆర్డిఏ పిడి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

### రెండు సామాజిక వర్గాలు
# కలిసి ముందుకు వెళ్లాలి



### ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారం
# వేగవంతం చేయాలి
**జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**



**అనంతపురం, ఫిబ్రవరి 24 నవభూమి** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అర్జీలను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. మాలోల, డిప్యూటీ కలెక్టర్ లు తిప్పేనాయక్, మల్లికార్జున, ఆనంద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి 502 ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" అర్జీల పరిష్కారం వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్ అర్జీలను గడువులోపే పరిష్కరించాలని, ఎలాంటి పెండింగ్ ఉంచరాదన్నారు. జిల్లా అధికారులంతా జవాబుదారీతనంతో అర్జీల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అర్జీల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం ఉండరాదని, మళ్లీ రీఓపెన్ కాకుండా నాణ్యతగా అర్జీలను పరిష్కరించాలని, ఈ విషయమై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. అనంతరం భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రూపొందించిన మీ ముఖ్య అవసరాలను సరిగ్గా గుర్తించండి, తెలివిగా నడుచుకోండి, ఆర్థిక క్రమశిక్షణ పాటించండి, బాధ్యతాయుతంగా అప్పు చేయి, టైంకి చెల్లించు, మంచి క్రెడిట్ స్కోర్ కొనసాగించు, మీ నెలసరి బడ్జెట్ ని ప్లాన్ చేసుకొని పొదుపు చేయండి అనే పోస్టర్లను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రామచంద్రారెడ్డి, సిపిఓ అశోక్ కుమార్, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, హౌసింగ్ పిడి సైలజ, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, డిటిసి వీర్రాజు, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్ ఆర్ ఆదోని, హెచ్ఎల్సి ఎస్ఈ రాజశేఖర్, డిఎంహెచ్ఓ డా. ఈబి. దేవి, డా. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా. కిరణ్ కుమార్ రెడ్డి, పశు సంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డిఈఓ ప్రసాద్ బాబు, ఎల్డిఎం నర్సింగరావు, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నేడు అల్లూరి సీతారామరాజు అకాడమీ ఆఫ్ మెడికల్ అండ్ సైన్స్ కాలేజీ 25వ వార్షికోత్సవం






**దెందులూరు ఫిబ్రవరి 24** రాష్ట్రంలోనే వైద్యరంగంలో అత్యంత అడ్వాన్స్ టెక్నాలజీ తో వైద్య రంగంలోనే అనేక నూతన రికార్డులను సృష్టిస్తూ దూసుకుపోతున్న దెందులూరు నియోజకవర్గం పరిధిలోని సీతారామరాజు అకాడమీ ఆఫ్ మెడికల్ అండ్ సైన్స్ కాలేజీ 25వ వార్షికోత్సవాన్ని మంగళవారం మల్కాపురం పాలగుడెం పరిధిలోని ఆశ్రమం ఆసుపత్రి కాలేజీ ఆవరణలో నిర్వహిస్తున్నామని అల్లూరి సీతారామరాజు సైన్స్ అండ్ కాలేజీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీన ఎంపీ గోకరాజు గంగరాజు ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని ఆశ్రమ ఆస్పత్రి యాజమాన్యం తెలిపింది. 25 సంవత్సరాల వార్షికోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు అకాడమీ ఆఫ్ సైన్సెస్ కాలేజీలో 2019 సంవత్సరానికి చెందిన విద్యార్థులతో పాటు 25 వార్షికోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా కనులు పండుగ నిర్వహిస్తున్నామని ఆశ్రమ ఆస్పత్రి పి ఆర్ ఓ ప్రసాద్ తెలిపారు

# ప్రతి ఒక్కరు వివాహ వ్యవస్థ కుటుంబ వ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలి

### టిడిపి నియోజకవర్గ మహిళా నాయకురాలు ముంగర ఉమాదేవి

**దెందులూరు ఫిబ్రవరి 24** రెండు మనసుల్ని రెండు కుటుంబాల్ని ఒక్కటి చేసేది వివాహమని వివాహ వ్యవస్థ కుటుంబ వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని దెందులూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు పైడి చింతపాడు గ్రామానికి చెందిన గ్రామ ప్రముఖురాలు ముంగర ఉమాదేవి అన్నారు. కొల్లేరు గ్రామమైన ప్రత్తి కోళ్లలంక గ్రామానికి చెందిన చింతల వారి వివాహ ఆహ్వానం మేరకు పత్తి కోళ్లలంకలోని ఎస్సీ దళితవాడలో సిబిసి ఎన్ సి చర్చిలో నూతన దంపతులైన సునీల్ అమూల్య నూతన వధూవరులను టిడిపి మహిళా నియోజకవర్గ నాయకురాలు ముంగర ఉమాదేవి సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులతో పిల్లాపాపలతో సంతోషంగా ఉండాలని ఆశీర్వదించారు. ఎన్ని కష్టనష్టాలు వచ్చినా బాధలు వచ్చిన వివాహ వ్యవస్థను ఉమ్మడి కుటుంబ వ్యవస్థను బలోపేతం చేస్తూ జీవితంలో ముందుకు వెళ్లాలని కోరారు.



## రెండు సామాజిక వర్గాలు

# కలిసి ముందుకు వెళ్లాలి

- తమ వైసిపి ప్రభుత్వంలో అటు మాల మాదిగ రెండు సామాజిక వర్గాలకు సమన్యాయం జరిగింది
- పార్లమెంట్ సభ్యులు గొల్ల బాబురావు. నవసమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఊదరగొండి చంద్రమౌళి ,ఏలూరు డిప్యూటీ మాజీ నుకపెయ్యి సుధీర్





**దెందులూరు ఫిబ్రవరి 24** చాలా సున్నితమైన సమస్యను టిడిపి కూటమి ప్రభుత్వం జటిలం చేసి అన్నదమ్ముల ఉన్న మాల మాదిగ సామాజిక వర్గాల మధ్య గొడవలు పెట్టే విధంగా ఎస్సీ వర్గీకరణ అమలంటూ ప్రచారం చేస్తున్నారని దీనివల్ల రెండు సామాజిక వర్గాలు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని వర్గీకరణ పై ప్రభుత్వం పునః ఆలోచన చేయాలని పార్లమెంట్ (రాజ్యసభ) సభ్యుడు గొల్ల బాబురావు. ఏలూరు డిప్యూటీ మాజీ మేయర్ నూకపెయ్యి సుధీర్. దళిత యువ నేత నూక పెయ్యి కార్తీక్. నవ సమాజ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఊదరగొండి చంద్రమౌళి. ఎస్సీ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పవరం గ్రామ సర్పంచ్ డాక్టర్ మెండెం సంతోష్ కుమార్. రాష్ట్ర అటవీశాఖ మాజీ స్టేట్ డైరెక్టర్ పల్లెం ప్రసాద్. జిల్లా యువ నాయకుడు గొల్ల కిరణ్. ప్రముఖ ప్రొఫెసర్ ఎన్ ఈ డి పాల్. తదితరులు ఆధ్వర్యంలో ఏలూరులోని ఎస్సీ దళిత సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జాబిల్లి కాన్ఫిరెన్స్ హాల్లో మీట్ ద ప్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబురావు మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా అటు మాల సామాజిక వర్గం ఇటు మాదిగ సామాజి వర్గాలకు రెండు సామాజివర్గాలకు సమన్యాయం చేయడం జరిగిందని ప్రభుత్వం మరో మారు వర్గీకరణ పై పునరాలోచన చేయవలసిన అవసరం ఉందని అన్నారు. మంత్రిగా ఉండి రాజ్యాంగానికి విలువ ఇవ్వకుండా రెడ్బుక్ రాజ్యాంగం అంటూ అవహేలన చేయడం ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి విరుద్ధం అని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో అన్నదమ్ముల ఉన్న ఎస్సీల్లోని రెండు సామాజిక వర్గాల మధ్య విభేదాలు ఎవరు సృష్టించవద్దని ఎవరికి అన్యాయం జరగకుండా న్యాయమైన విధంగా ప్రభుత్వం ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎస్సీ మాల జెఏసి ఆధ్వర్యంలో రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబురావును ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో పలువురు ఎస్సీ దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు

## రైతుల కోసం కేంద్ర రాష్ట్ర

# ప్రభుత్వాలు అనేక పథకాలు

- రైతుల సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యం
- అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం ఫిబ్రవరి 24 నవభూమి** బుక్కరాయ సముద్రం మండలం రెడ్డి పల్లి ఎన్ జి రంగా వ్యవసాయ పరిశోధన కేంద్రం లో పీ ఎంకిసాన్ సన్మాన్ సమ్మేళనం కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.ఈ సంధ్బంగా ఎం పీ అంబికా మాట్లాడుతూ మాట్లాడుతూ పిఎం కిసాన్ కార్యక్రమం ద్వారా దేశంలో రైతులందరికీ అనేక కార్యక్రమాలు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అందజేస్తున్నారని, ఎన్డీయే ద్వారా రాష్ట్ర సీఎం నారా చంద్రబాబు నాయుడు రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని,ప్రతిగ్రామంలో పార్టీల కతీతంగా రైతు సంక్షేమ సంఘం ఏర్పాటు చేసుకోవాలని, కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే ప్రతి అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని, అనంతపురం జిల్లాలో మామిడి పంటలకు ప్రభుత్వం పిందె దశలో మామిడికాయలకి కవర్లు ఏర్పాటు చేయడం ద్వారా మంచి పంటను పొందవచ్చని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జిల్లాలో పంట పండించడానికి డ్రిప్పు సిస్టం ఉపయోగించుకోవాలని వాటి ద్వారా ఎక్కువ పంటలు పండించుకోవడానికి అవకాశం ఉందని తెలియజేశారు. కేంద్రీయ పరిశోధనా స్థానం ద్వారా నిర్వహించు కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల రైతులు పంట మెలకువలు నేర్చుకొని మంచి పంటలు సాగు చేయడానికి అవకాశం ఉందని ఎంపీ తెలియజేశారు. ప్రధానమంత్రి పిఎం కిసాన్ 19వ విడత దేశవ్యాప్తంగా బటన్ నొక్కి నిధులను విడుదల చేశారు. ప్రతి సంవత్సరం మూడు దఫాలుగా కేంద్ర ప్రభుత్వం రైతులకు సహాయ సహకారం అందిస్తున్న అని తెలియజేశారు. మన జిల్లాలో 57 కోట్లు ఇందులో మంజూరు చేశారని జిల్లా వ్యవసాయ అధికారి తెలియజేశారు. కేంద్రీయ కృషి విజ్ఞాన కేంద్రం, రెడ్డిపల్లి కార్యక్రమం కోఆర్డినేటర్ మల్లేశ్వరి మాట్లాడుతూ ఈ పరిశోధన కేంద్రంలో రైతులకు వరి వేరుశనగ పెసర, కంది వాటికి విత్తనాలనుఅందజేస్తున్నామని, వర్మీ తయారీ కోళ్ల పరిశ్రమ, సాయిల్ టెస్ట్ మొదలైన సేవలు రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. రైతులకు కావలసినటువంటి సాంకేతిక పంటలు సాగు చేయు విధానాలను, సూచనలు సలహాలు అందజేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ పరిశోధన కార్యక్రమం కోఆర్డినేటర్ మల్లీశ్వరి పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ వసుంధర అగ్రికల్చర్ జెడి ఉమామహేశ్వరమ్మ, హెచ్ ఓ డి భార్గవి, హార్టికల్చర్ ఆఫీసర్ నరసింహ ప్రాజెక్ట్ డైరెక్టర్ రఘునాథ రెడ్డి ఏపీఎంఐపీ మద్దిలేటి ఆత్మ అనేక మంది రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అంగన్వాడి టీచర్లకు పాఠశాల సంసిద్ధతపై శిక్షణా కార్యక్రమం

### ఐదో రోజు మండల విద్యాశాఖ అధికారి అన్నమ్మ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం



















**దెందులూరు ఫిబ్రవరి 24** స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులను ప్రారంభంలోనే క్రమశిక్షణతో పాటు ఆటపాటలతో కూడిన విద్యతో ఆకర్షణమైన విద్యను నూతన టెక్నాలజీని అనుసరించి ఆంగ్లభోదనకు అనుకూలంగా పాఠశాల కు సంసిద్ధంగా తయారుచేయాలని దెందులూరు మండల విద్యాశాఖ అధికారి అన్నమ్మ అన్నారు. సోమవారం దెందులూరు మండలం దెందులూరు శ్రీ గారపాటి హైమావతి ఉన్నత పాఠశాలలో హెచ్ఎం మల్లికార్జునరావు. అంగన్వాడి టీచర్లకు శిక్షణ ఇచ్చే ట్రైనర్ ఉపాధ్యాయులు పాండురంగారావు .జైపాల్ ఆధ్వర్యంలో అంగన్వాడి దెందులూరు సెక్టర్ సూపర్వైజర్ చిట్టమ్మ. పోతునూరు సెక్టర్ సూపర్వైజర్ శ్రీదేవి. సోమవరపుపాడు సెక్టర్ సూపర్వైజర్ పద్మభూషణం ఆధ్వర్యంలో 5వ రోజు అంగన్వాడి టీచర్లకు పాఠశాల సంసిద్ధత అనే కార్యక్రమం పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీలో చిన్నారులకు విద్య నేర్పిన తర్వాత ప్రాథమిక పాఠశాల కి వెళ్లే సమయానికి ఏ విధంగా అంగన్వాడీ చిన్నారులు సంసిద్ధత గా ఉండాలని దానిపై అంగన్వాడీ టీచర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు

### జీడి పంటకు మద్దతు ధరకోసం

# అసెంబ్లీలో చర్చించాలి

◆ జీడీ పిక్కలకు మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



**మాడుగుల ఫిబ్రవరి 24 నవభూమి దేవరాపల్లి :** మండలం లోని జీడీ పంటకు మద్దతు ధర కోసం అసెంబ్లీలో చర్చించి ప్రభుత్వమే మద్దతు ధర ఇచ్చి రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని పంటలు నష్ట పోయిన రైతులకు నష్టం పరిహారం చెల్లించాలని జీడి కి బోర్డు ఏర్పాటు చేయాలని పెట్టుబడులు కోసం రుణాలు మంజూరు చేసి ఈ క్రాఫ్ నమోదు చేయాలని సోమవారం నాడు సిపిఎం గిరిజన సంఘాలు అద్వర్యం లో గిరిజన రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేసారు.అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.వెంకన్న మండల కార్యదర్శి బీటి దోర అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జీడీ పంటకు గిట్టు బాటు ధర లేక రైతులు దళారీల చేతిలో దోపిడీకి గురై తీవ్రంగా నష్ట పోతున్నారని తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం,వాణిజ్య పంటలకు మద్దతు ధరలు ప్రకటిస్తుంటాయని , కానీ జీడి పంటకు మాత్రం మద్దతు ధర ప్రకటించడం లేదన్నారు. దీనిపై ఈరోజు అసెంబ్లీలో చర్చించి జీడి కి బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం జీడీ పంటను గుర్తించకపోవడంతో ప్రవేటు వ్యాపారులు దీనిని అవకాశంగా తీసుకొని తమకు ఇష్టం వచ్చిన ధరకు రైతుల వద్ద కొనుగోలు చేస్తున్నారని అగ్రహారం వ్యక్తం చేసారు.ధర నిర్ణయంలో ఎటువంటి శాస్త్రీయత గాని, పారదర్శకత గాని లేదన్నారు. ప్రతి సంవత్సరం జీడీ పిక్కలు 80 కేజీల బస్తా ప్రవేటు వ్యాపారులు 7000 రూపాయలకు మించి కోనుగోలు చేయడం లెదన్నారు.ఒక బస్తా జీడి పిక్కల నుండి 25 కేజీల పప్పు వస్తుందని కేజీ పప్పు ధర 800 రూపాయలు అంటే ఒక బస్తా పిక్కలు వలన 20 వేల రూపాయలు వస్తుందని తెలిపారు.ఒక బస్తా పిక్కలు ప్రోసెసిడింగ్ కి 2000 రూపాయలు ఖర్చు అవుతుందని రైతులు కోరిన విధంగా బస్తా జీడి పిక్కలు ధర 16,000 ప్రకటించిన ఇంకా వ్యాపారులకు 2000 రూపాయలు మిగులుతుందన్నారు.దీంతో పాటు జీడి తొక్క, నూక ఇతర ఉప ఉత్పత్తుల నుంచి కూడా వ్యాపారులు ఆదాయం పొందుతున్నారని తెలిపారు.దీని వలన అటు రైతులు ఇటు వినియోగ దారులు కూడా దోపిడీకి గురవు తున్నారని తెలిపారు.కాబట్టి ప్రభుత్వమే జీడి పంటకు గిట్టుబాటు ధర నిర్ణయించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేసారు.జీడి పిక్కలు 80 కేజీల బస్తాకు 16 వేల రూపాయలు గిట్టుబాటు ధర ప్రకటించి ఆర్బికేల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.రాష్ట్రంలో జీడి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. జీడి పంట విస్తరణకు మరియు నిర్వహణకు గతంలో ఇచ్చిన రాయితీలు పునరుద్ధరించాలి.స్థానికంగా పండిన జీడి పిక్కలు కొనుగోలు చేసిన తరువాత మాత్రమే విదేశీ జీడి పిక్కలు దిగుమతికి అనుమతించాలి. జీడి పరిశోధనా కేంద్రాలు ప్రాంతాల వారీగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేసిన నాణ్యమైన మొక్కలు రైతులకు అందించాలి. ఉపాధి హామీ పథకం ద్వారా జీడి తోట అభివృద్ధికి ఎకరాకు 9 వేల రూపాయలు రైతులకు క్షేత్రస్థాయిలో అందించాలని తెలిపారు.జీడి పంటకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకుల ద్వారా పంట రుణాలు అందించాలని వారు డిమాండ్ చేసారు.ఈరోజు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో జీడీ పంటకు బడ్జెట్లో నిధులు కేటాయించి మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వమే రైతు భరోసా కేంద్రాలు ద్వారా కోనుగోలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ దేముడు డి శంకర్ బి నాగ్వేరరావు డి దాసు కె సుదర్శన్ కె రామాస్వామి ఇ గోపాలుడు పి శ్రీరాం మామిడి దేముడు గూట్ల దేముడు చేదల ఎరకన్న దోర పి,మహాలక్ష్మీ తో పాటు అదిక సంఖ్యలో గిరిజన రైతులు తదితరులు పాల్గొన్నారు.

### కళాంజలి ప్రతిభా పురస్కారం అందుకున్న

# 'బడబాగ్ని ఆంజనేయరాజు'

◆ మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి చేతుల మీదుగా ప్రతిభ పురస్కారం అందుకున్న ఆంజనేయరాజు

◆ కళాంజలి ప్రతిభా పురస్కారం అందుకున్న ఆంజనేయరాజుకు శాలువాలతో సత్కరించిన పలువురు ప్రముఖులు

**నెల్లూరు,ఫిబ్రవరి 24,(నవభూమి)::**నెల్లూరు నగరంలో టౌన్ హాల్ ప్రాణంగంలోని మినీ హాల్ (ఏసీ హాల్)లో కళాంజలి అనంత్ ఆధ్వర్యంలో ప్రముఖ రంగస్థలం టీవీ,సినీ నటుడు,కేంద్ర ఫిల్మ్ సెన్సార్ బోర్డ్ మాజీ సభ్యులు అల్లూరుకు చెందిన బడబాగ్ని ఆంజనేయరాజుకి కళాంజలి ప్రతిభ పురస్కారం అందించే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,శివ ప్రియమ్మ దంపతులు పాల్గొని..ప్రముఖ రంగస్థలం టీవీ,సినీ నటుడు,కేంద్ర ఫిల్మ్ సెన్సార్ బోర్డ్ మాజీ సభ్యులు బడబాగ్ని ఆంజనేయరాజుకి శాలువాలతో.. గజమాలతో ఘనంగా సత్కరించి.. కళాంజలి ప్రతిభా పురస్కరాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బడబాగ్ని ఆంజనేయరాజు సినిమా రంగంలో అనేక పాత్రలు పోషించి.. ఆయనకంటూ సినిమా రంగంలో ఒక స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు.బడబాగ్ని ఆంజనేయరాజుకు కళాంజలి ప్రతిభ పురస్కారం తన చేతుల మీదుగా అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ వాకాటి విజయ్ కుమార్ రెడ్డి, నలుబోలు బలరామయ్య నాయుడు,జేవి రామ్మోహన్,కనగలూరి రమణారావు, రావూరి జగన్మోహన్,పలువురు ప్రముఖులు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.






## నెల్లూరు ప్రింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా 'ప్రింటర్స్ డే'





**నెల్లూరు,ఫిబ్రవరి 24,(నవభూమి)::**ప్రింటర్స్ డే సందర్భంగా నెల్లూరు ప్రింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని తిప్పరాజువారి వీధిలో ఉన్న జోహాన్స్ గూట్ బర్గ్ విగ్రహానికి నెల్లూరు ప్రింటర్స్ అసోసియేషన్ సభ్యులందరూ కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి.. ఒకరికొకరు తినిపించుకుంటూ.. ప్రింటర్స్ డే శుభాకాంక్షలు తెలుపుకున్నారు.సుమారు 500 మందికి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నెల్లూరు ప్రింటర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రింటర్స్ డే సందర్భంగా గత 15 సంవత్సరాల నుంచి ప్రింటర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.సుమారు 500 మందికి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు ప్రింటర్స్ అసోసియేషన్ కార్యదర్శి పివి రమణారెడ్డి,సెక్రెటరీ మహేశ్వర రావు,గౌరవ అధ్యక్షులు ఎన్ సురేష్ రెడ్డి,శ్యామల్ రెడ్డి, అసోసియేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## 11 స్థానాలు వచ్చినా జగన్ తీరులో మార్పు రాలేదు

### అనర్హత నుంచి తప్పించుకునేందుకు జగన్ అసెంబ్లీకి వచ్చారు

### ప్రతిపక్ష హెూదా ఒకరిస్తే రాదు..అది గుర్తుంచుకోండి



**అనంతపురం ఫిబ్రవరి 24 నవభూమి** అధికారంలో ఉన్నప్పుడు అంహకారంతోనూ, స్వార్థ పూరిత పాలన సాగించిన జగన్ రెడ్డిని 11 స్థానాలకే పరిమితం చేశారని.. అయినా ఆయన తీరుపై మార్పు రాలేదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. వైసీపీకి చెందిన ఎమ్మెల్యేలు అసెంబ్లీని బాయ్ కాట్ చేసిన అంశంపై ఆయన తీవ్రంగా స్పందించారు. జగన్ని నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు ఆయన ఏం చేస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. మంచి చేస్తున్న తెలుగుదేశం ప్రభుత్వంపై నిత్యం విమర్శలు చేస్తూ, ఏదో ఒక అలజడి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఆయనకు ప్రజలన్నా, ప్రజాస్వామ్యం అన్నా, ఎన్నికల కమిషన్ నిబంధనలన్నా లెక్కలేదన్నారు. ప్రజలు వైసిపికి ప్రతిపక్ష హెూదా లేకుండా చేసినా కూడా ఆయనకు బుద్ధి రాలేదన్నారు. ప్రతిపక్ష హెూదా ఇవ్వాలని గవర్నర్ ప్రసంగానికి అడ్డు తగలడం ఏంటని నిలదీశారు. అసెంబ్లీలో వైసీపీ ఎమ్మెల్యేల వ్యవహారశైలి వారి దిగుజారుడుతనానికి నిదర్శనంగా కనిపించిందన్నారు. ఎవరైనా అసెంబ్లీలో ప్రజా సమస్యలపై పోరాడటం చూస్తుంటాం కానీ..ప్రతిపక్ష హెూదా కోసం పోరాడే వారిని ఇప్పుడే చూశామన్నారు. జగన్ సహా వైసీపీ ఎమ్మెల్యేలకు ప్రజా సమస్యలపై భాధ్యత లేదన్నారు. ప్రజా సమస్యల కన్నా జగన్‌కు అసెంబ్లీలో ప్రతిపక్ష హెూదానే ముఖ్యమా? అంటూ నిలదీశారు. ప్రతిపక్ష హెూదా ఒకరిస్తే వస్తుందా అంటూ ప్రశ్నించారు. సభ్యత్వాలు రద్దవుతాయని హాజరు కోసం అసెంబ్లీకి వచ్చినట్టు ఉందని కామెంట్ చేశారు. వారికి ఎమ్మెల్యేలుగా ఉండటం ఇష్టం లేకపోతే రాజీనామా చేయాలన్నారు. ప్రజల పట్ల వారికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా అసెంబ్లీలో ఉండేవారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వ్యాఖ్యానించారు.

### కోసిగి సెక్షన్‌కు వాటా ప్రకారం

# సాగునీరు విడుదల చేయాలి

- అధికారులు సాగునీటిని అమ్ముకుంటు రైతుల కడుపు కొడుతున్నారు
- సాగునీటి సంఘం అధ్యక్షులు డబ్ల్యూటిసి ప్రసిడెంట్లు,మెంబర్స్, ఆగ్రహం





**కోసిగి ఫిబ్రవరి 24(నవభూమి)** కోసిగి మండలం సెక్షన్ కు సంబంధించి ఎల్ఎల్ సి నుండి వాటా ప్రకారం మా మండలానికి రావలసిన సాగునీరు విడుదల చేసి రైతులకు న్యాయం చేయాలని కోసిగి మండలం సాగునీటి సంఘం అధ్యక్షులు జంపాపురం అనంతసేనారెడ్డి మరియు డబ్ల్యూటీసి ప్రెసిడెంట్లు డబ్ల్యూటీసి మెంబర్లు రైతులు సంబంధిత ఇరిగేషన్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం నాడు కోసిగి మండలం సాగునీటి సంఘ అధ్యక్షులు అనంతసేనారెడ్డి డబ్ల్యూటిసి ప్రసిడెంట్లు ,మెంబర్స్ రైతులతో కలిసి ఎల్ ఎల్ సి కాలువను, మాధవరం మేజర్ కెనాల్ ను, జమ్మలదిన్నె చెరువును, వారు పరిశీలించారు .కోసిగి మండలానికి రావలసిన సాగనీటి వాటా లో సగభాగం కూడా సాగునీరు మండలానికి రావడంలేదని దీంతో రైతుల ఇబ్బందులు పడుతూ వచ్చే కొన్ని నీటినే ఆక్కడ దక్కడ నిలుపుదల చేసుకుంటూ పొలాలకు కట్టుకుంటున్నారని ,దీంతో రైతుల చాలా ఇబ్బందులు పడుతూ నీటిని వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలానికి దాదాపుగా 30 క్యూసెక్కుల నీరు రావాల్సి ఉండగా కనీసం ఇందులో సగం సాగునీరు కూడా రావడం లేదని పశువుల కు కూడా తాగ డానికి నీరు లేవని , దాదాపుగా 3600 ఎకరాలు ఆరికట్టు భూమి ఉండగా ఇందులో సాగుకు నోచుకోని భూమి చాలా ఉందన్నారు .జమ్మలదిన్నె ద చెరువులో ఎల్ ఎల్ సి కాలువలోను పెద్ద ఎత్తున నీరు ఉన్నప్పటికీ కోసిగికి మాత్రంసాగునీరు వదలకపోవడంలో అంతర్యమేమిటో అర్థం కావడంలేదని వాళ్ళ ఆవేదన వ్యక్తం చేశారు .అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రైతులకు చాలా ఇబ్బందులు కలగజేస్తున్నారని రైతులు ఇప్పటికే పంటలు సరిగా లేక వలస బాట పడుతున్నారని మరికొంతమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వారన్నారు .దిద్దిచెరువు నుండి గాని సాగునీరు అందించేందుకు అధికారులు ప్రయత్నం చేయకపోగా ఇష్టం సారంగా సాగునీటిని అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే అధికారుల బండారం బయట పెట్టవలసి వస్తుందని ఆయన అసహనం వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ఇరిగేషన్ అధికారులు స్పందించి ప్రతి రైతుకు, ప్రతి ఎకరానికి సాగునీరు అందించాలని వారు విజ్ఞప్తి చేశారు.

### ఎమ్మెల్సీ ఎన్నికల సరళిపై ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో

# దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో అవగాహన సమావేశం

- భారీ స్థాయిలో పాల్గొన్న కూటమి నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇన్చార్జిలు
- దిశా నిర్దేశం చేసిన ప్రత్యేక పరిశీలకులు గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్, చెన్నుపాటి గాంధీ

**దెందులూరు.ఫిబ్రవరి 24** ”అత్యధిక మెజారిటీ తో ఎన్డీయే కూటమి అభ్యర్థి విజయం సాధించేలా దెందులూరు నియోజకవర్గం నుంచి అన్ని విధాల కృషి చేయాలి - ఓటర్లకు క్షేత్ర స్థాయిలో అవగాహన కలిపించటం కోసం ప్రతి 30మంది ఓటర్లకు ఒక ఇన్చార్జినీ నియమించటం జరిగింది - దెందులూరు నియోజకవర్గ పరిధిలో దాదాపు 250 మంది ఎమ్మెల్సీ ఎన్నికల్లో బూత్ ఇన్చార్జి లుగా క్రియాశీల - నియోజక వర్గ పరిశీలకులు ఇచ్చిన సలహాలు సూచనలు అమలయ్యేలా ప్రతి బూత్ ఇన్చార్జి చర్యలు చేపట్టాలి” : దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ వ్యాఖ్యానించారు.ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళి ప్రత్యేకంగా ఉంటుంది - ఓటర్లకు దీనిపై విస్తృత అవగాహన కల్పించాలి - ప్రతి ఓటు పోలింగ్ అయ్యేలాగా బూత్ ఇన్చార్జి లు చర్యలు చేపట్టాలి - ఓటర్లు వాళ్ల వ్యక్తిగత పెన్నులను ఉపయోగించకుండా, ఓటు వృధా అయ్యేలా ఇతర అంశాలు బ్యాలెట్ పత్రాలపై నమోదు చేయకుండా కూటమి అభ్యర్థికి తొలి ప్రాధాన్యత ఓటు వేసేలాగా బూత్ ఇంచార్జీలు ఓటర్లకు అవగాహన కల్పించాలి...లి ఉంటుంది - ఓటర్లకు దీనిపై విస్తృత అవగాహన కల్పించాలి - ప్రతి ఓటు పోలింగ్ అయ్యేలాగా బూత్ ఇన్చార్జి లు చర్యలు చేపట్టాలి - ఓటర్లు వాళ్ల వ్యక్తిగత పెన్నులను ఉపయోగించకుండా, ఓటు వృధా అయ్యేలా ఇతర అంశాలు బ్యాలెట్ పత్రాలపై నమోదు చేయకుండా కూటమి అభ్యర్థికి తొలి ప్రాధాన్యత ఓటు వేసేలాగా బూత్ ఇంచార్జీలు ఓటర్లకు అవగాహన కల్పించాలి” : దెందులూరు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు సహా పలువురు కూటమి నాయకుల వ్యాఖ్య..ఈ సమావేశంలో దెందులూరు నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ , నియోజకవర్గ పరిశీలకులు చెన్నుపాటి గాంధీ బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ , టిడిపి మండల పార్టీల అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు) బొప్పన సుధా . లావేటి శ్రీనివాస్, నంబూరి నాగరాజు సహా పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇంచార్జీ లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు







# ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చొరవతో తీరిన తాగునీటి సమస్య

## నీరు పుష్కలంగా పడడంతో ఎమ్మెల్యే పల్లె సింధూర కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు



**అనంతపురం ఫిబ్రవరి 24 నవభూమి** పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవతో పుట్టపర్తి మండలంలోని కప్పల బండ పంచాయతీలో త్రాగునీటి సమస్యకు అధికారులు పరిష్కారం చూపారు. కప్పల బండ పంచాయతీలో ప్రజలు త్రాగునీటి సమస్యతో చాలా ఇబ్బంది పడుతున్నారని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి దృష్టికి తీసుకవచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆదేశాల మేరకు రూ.5 లక్షల 50 వేల మండల నిధులతో సోమవారం నూతన బోరు వేసారు. మామిళ్ళకుంట క్రాస్ లోని దేవాలయం వెనుక వైపున 520 అడుగులు నూతన బోరు వేయడంతో నీరు పుష్కలంగా లభించాయి. గ్రామస్తుల విన్నపం మేరకు నీటి పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి తక్షణమే నూతన బోరు,పైపు లైన్ పనులు మంజూరు చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి కప్పల బండ పంచాయతీ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నూతన బోరు ఏర్పాటుకు సహకరించిన స్థానిక సర్పంచ్ ఎంపీటీసీ స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలకు స్థానిక ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మోద కొండమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పల రాజు



**మాడుగుల ఫిబ్రవరి 24 నవభూమి** మాడుగుల : ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం మాడుగుల ఇలవేల్పు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవాన్ని మార్చి 4 వ తేదీన నిర్వహిస్తున్నట్లు నేపథ్యం లో ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పల రాజు సమక్షం లో సోమవారం తీర్థ మహోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 4 న నిర్వహించే అమ్మవారి తీర్థ మహోత్సవం ఏర్పాట్లు మొదలైనట్లు ఆయన తెలిపారు.ప్రతి ఒక్కరూ అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.అమ్మవారి తీర్థ మహోత్సవాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో కమిటీ ప్రతినిధులు దంగేటి సూర్యారావు , పల్లెల రాము , భీమరశెట్టి పైడి నాయుడు , కె.నానాజీ , నందరపు రవితేజ , కుప్పిలి భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు నిరుద్యోగ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు



**కౌతాళం, ఫిబ్రవరి24(నవభూమి):** కౌతాళం మండలంలోని బీసీ కార్పొరేషన్ సొసైటీ లిమిటెడ్ క్రింద 2024- 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రుణముల కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు మంగళవారం ఉదయం 10 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ సుబ్బరాజు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ధ్రువ పత్రములతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు.ఆధార్ కార్డు , పాన్ కార్డు , రేషన్ కార్డు, లబ్ధిదారుని బ్యాంక్ అకౌంట్ పాస్ పుస్తకము జిరాక్స్ కాపీ, లబ్ధిదారుడు ఉద్యమం పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న డాక్యుమెంట్, లబ్ధిదారుడు ప్రస్తుతం యూనిట్ యొక్క ఫోటో అండ్ ప్రాజెక్టు రిపోర్ట్, లబ్ధిదారుడు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు ఫారం మరియు డాక్యుమెంట్లు. సమర్పించాలని ఎంపీడీవో తెలిపారు.దరఖాస్తుల పరిశీలన తర్వాత అర్హుల జాబితా ప్రకటన చేస్తామన్నారు.

## జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను

# పకడ్బందీగా నిర్వహించాలి



**జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి**

**బాపట్ల - నవభూమి:**సోమవారం ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష నిర్వహణపై వీక్షణ సమావేశం ద్వారా చీఫ్ సూపర్డెంట్లలతో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 1వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు జరుతాయని ఆయన అన్నారు. జిల్లాలో 36 సెంటర్లలో పరీక్షలు నిర్వహించము జరుగు తుందిని ఆయన అన్నారు. ఈ పరీక్షలకు మొత్తం 19వేల219 మంది విద్యార్థులు హాజరవుతున్నారనిఆయన తెలిపారు. మొదటి రోజు మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్ష, రెండవరోజు ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్ష జరుగుతుందన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరుగు తుందన్నారు. విద్యార్థులకు బస్సు సౌకర్యం కొరకు ఏపీఎస్ఆర్టీసీ కు బస్సు బయలుదేరు స్థలము, పరీక్షా కేంద్రం వివరములను, బయలుదేరు సమయం తెలుపుతూ లేఖ వ్రాయాలన్నారు. విద్యార్థులకు ప్రయాణంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.ప్రతి విద్యార్థిని ఉదయం 8:30 కు పరీక్షా కేంద్రంలో ప్రవేశానికి అవకాశం కల్పించాలని ఆయన అన్నారు. 9 గంటల తర్వాత ఎవరిని పరీక్షా కేంద్రంలోనికి అనుమతించబడదని అన్నారు. పరీక్షా కేంద్రం చుట్టుపక్కల మండల రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో 144 సెక్షన్ నిర్వహించబడుతుందన్నారు. దీనికి సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్ ఎమ్మార్వోలకు లేఖ వ్రాయలని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో ఇన్విజిలేటర్లు తక్కువ ఉంటే సంబంధిత ఎంఈఓ లకు తెలిపి సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రంకు నిర్దేశించిన సెట్ పేపర్లు 1,2,3 అనేది ఆ రోజు ఉదయం ఇవ్వబడు తుందన్నారు. పోలీస్ స్టేషన్ కు వెళ్ళి ఆ ప్రకారంగా సెట్ ప్రశ్నపత్రాలను తీసుకోవాలని ఆయన తెలిపారు.సందేహాలు ఉంటే డిఇఓ తో సంప్రదించాలని చీఫ్ సూపరింటెండెంట్లకు ఆయన తెలిపారు. ప్రశ్నాపత్రాలు తీసుకొనుటకు ఉదయం 8 గంటలకు పేపర్ కస్టోడియన్లు అందరూ పోలీస్ స్టేషన్ కు వెళ్లాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్లు అందరూ ఉదయం 8:15 నిమిషాలకు పోలీస్ స్టేషన్ కు చేరుకోవాలన్నారు. 8:30 నిమిషాలకు ప్రశ్నా పత్రాలను బాక్స్ నుండి బయటకు తీయాలన్నారు. ఆ ప్రశ్న పత్రాలను పోలీసు వారి సహాయంతో నాలుగు చక్రాల వాహనంలో మాత్రమే ఆయా పరీక్షా కేంద్రాలకు తీసుకువెళ్లాలని ఆయన తెలిపారు. ప్రశ్న పత్వాలను తీసుకు వెళ్లేటప్పుడు ఎవరైనా ఫోటోలు తీసిన యెడల, పేపర్ లీక్ అయిన ఎడల చీఫ్ సూప రింటెండెంట్లు బాధ్యత వహించా లన్నారు. ప్రశ్న పత్రము పోలీస్ స్టేషన్ నుండి పరీక్షా కేంద్రానికి, జవాబు పత్రాలు పోస్ట్ ఆఫీస్ కు తీసుకువెళ్లడానికి రోజుకు రూ. 250 మంజూరు చేయబడుతుందన్నారు. ప్రశ్నపత్రం విద్యార్థికి ఇచ్చిన తర్వాత ప్రశ్నాపత్రం పై హాల్ టికెట్ నెంబర్ వేయించాలని ఆయన తెలిపారు. విద్యార్థులను ఇబ్బంది పెట్టకూడదు అన్నారు. పరీక్షలు సీసీ కెమెరా పర్యవేక్షణలో జరగాలన్నారు. ప్రతి పరీక్ష హాల్లో సీసీ కెమెరా ఉన్నాయో లేదో ముందుగా చూసుకోవాలన్నారు. ప్రశ్నాపత్రం బయటకు తీసేటప్పుడు చీఫ్ సూపరింటెండెంట్, శాఖ పరి సిబ్బంది మాత్రమే ఉండాలన్నారు. ప్రశ్న పత్రాలను నేరుగా చీఫ్ సూప రింటెండెంట్, పరీక్షల సిబ్బంది మాత్రమే ఇన్విజిలేటర్లకు అందజేయాలన్నారు. నాన్ టీచింగ్ స్టాఫ్ లో ఒక అటెండర్ ను మాత్రమే వాడుకో వాలన్నారు. ఇతర సిబ్బంది ఎవరూ పరీక్షా కేంద్రంలో ఉండకూడదన్నారు. పరీక్షా కేంద్రంలో ఉండే ఇన్విజిలేటర్ల కు,అటెండర్ లకు ఫోటో గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు.పరీక్ష జరిగే హాల్ కు చీఫ్ సూపరింటెండెంట్, డీఈవో తప్ప మరెవరు వెళ్లకూడదన్నారు. విద్యార్థులను 12 గంటల తర్వాత మాత్రమే బయటకు వెళ్ళుటకు అనుమ తించాలన్నారు. పరీక్ష రాసేటప్పుడు ఓఎంఆర్ షీట్ పై విద్యార్థి సంతకం చేయాలన్నారు. ఓ.ఎం.ఆర్ షీట్ పై ఇన్విజిలేటర్ సంతకం చేసేటప్పుడు విద్యార్థి డేటా ఉందో లేదో చూసుకుని సంతకం చేయాలన్నారు. ఓ.ఎం.ఆర్ షీట్ పై విద్యార్థి హాల్ టిక్కెట్ నెంబరు వేసిన తర్వాత వారి నుండి హాల్ టికెట్ ను ఇన్విజిలేటర్ తీసుకోవాలన్నారు. విద్యార్థి జవాబు పత్రం ఇచ్చిన తర్వాత మాత్రమే హాల్ టికెట్ ను వారికి ఇవ్వాలన్నారు. పరీక్ష వ్రాసేటప్పుడు విద్యార్థిని తొందరపెట్టకూడదని ఆయన తెలిపారు. డిఇఓ తప్పనిసరిగా ప్రశ్న పత్రం అకౌంట్ నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్లు అనుమ తించబడవని ఆయన తెలిపారు. ఎవరి వద్దనైనా సెల్ ఫోన్ ఉన్న యెడల దానికి పూర్తి బాధ్యత చీఫ్ సూపరింటెండెంట్ల దేనని తెలిపారు. చీప్ సూపర్ ఇంటెండెంట్ లకు పరీక్షల నిర్వహణకు సంబంధించి సెల్ ఫోన్ ఇవ్వబడుతుందని అన్నారు. ఆ ఫోన్ మాత్రమే వాడాలన్నారు. పిల్లలు ఎవరైనా మాల్ ప్రాక్టీస్ కు పాల్పడినచో నిబంధన మేరకు ఆయా రిజిస్టర్ లలో నమోదు చేయాలన్నారు. మీడియా ప్రతినిధులకు పరీక్షా కేంద్రాలలోనికి అనుమతి లేదన్నారు. అధికారులు ఎవరైనా పరీక్షా కేంద్రానికి వచ్చిన యెడల వారి వివరాలను విజిటర్స్ రిజిస్టర్ లో నమోదు చేయించాలని ఆయన తెలిపారు. జవాబు పత్రంలో 24 పేజీల బుక్ లెట్ ఉంటుందన్నారు. విద్యార్థికి బుక్ లెట్ ఇచ్చినప్పుడు 24 పేజీలు ఉన్నాయో లేదో ఒకసారి చూసుకోవాలని ఆయన తెలిపారు. వాటిలో పేజీలు తక్కువగా ఉన్న లేదా చిరిగిన వాటిని మార్చాలన్నారు. పేపర్ లీకేజ్ సమస్య రాకుండా జాగ్రత్త వహించాలన్నారు. పేపర్ లీకేజీ వలన ప్రభుత్వ, రాష్ట్ర, జిల్లా పరిపాలన పరపతిని దెబ్బతీస్తుంది ఆయన అన్నారు. పేపర్ లీకేజ్ జరిగితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపారు. చీఫ్ సూప రింటెండెంట్, శాఖపర సిబ్బంది వారికి ఇచ్చిన హ్యాండ్ బుక్ ప్రకారం నిబంధనలను తూచా తప్పక పాటించాలని తెలిపారు. ఆకస్మిక తనిఖీలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి పరీక్షలు సజావుగా జరిగే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ విద్యాధికారి ఎర్రయ్య, సర్వ శిక్ష అభియాన్ అధికారి నాగిరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ కోదండరాం, జిల్లా పరిక్షా కమిటీ మెంబర్ సిహెచ్ సతీష్ బాబు, బి ఎ ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శేషకుమారి, చీరాల ఉమెన్స్ కాలేజీ ప్రిన్సిపల్ స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యకర్త మృతి బాధాకరం

- టిడిపి కార్యకర్త మృతికి నివాళులర్పించిన
- కౌతాళం టిడిపి టౌన్ అధ్యక్షుడు

**కౌతాళం, ఫిబ్రవరి24(నవభూమి):** కౌతాళం గ్రామంలో ఆదివారం ఉప్పారు సురేష్ అనే టీడీపీ కార్యకర్త బైక్ యాక్సిడెంట్ ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప సోదరుడు కౌతాళం గ్రామ అధ్యక్షులు కాశీ విశ్వనాథ్ టీడీపీ కార్యకర్త భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మట్టి ఖర్చుల కొరకు ఆర్థిక సహాయం అందించారు. టీడీపీ కార్యకర్త మృతి బాధాకరమని వాపోయారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ మరియు జిల్లా అధ్యక్షులు తిక్కా రెడ్డి మీ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటారు అని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సిద్దు రెహిమాన్ సిద్దా రహిమాన్ ఖాదర్ బాషా పుగ్గి నాగప్ప మరియు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## మోద కొండమ్మ అమ్మవారి ఆలయంలో మంచి నీటి సదుపాయం కొరకు పదివేల రూపాయలను విరాళంగా అందజేసిన భక్తులు



**మాడుగుల ఫిబ్రవరి 24 నవభూమి మాడుగుల :** మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత గ్రామ ఇలవేల్పు అయినటువంటి శ్రీ శ్రీ శ్రీ మోద కొండమ్మ అమ్మవారికి (గ్రామానికి చెందిన) ప్రస్తుతం విశాఖ పట్నం లో నివాసముంటున్న భక్తులు అమ్మవారి ఆలయం లో మంచి నీటి సదుపాయం కొరకు పది వేల రూపాయలను విరాళంగా అందజేశారు.గ్రామానికి చెందిన పుట్టా కొండలరావు నాగమణి దంపతుల కుమారులు మణికంఠ దిలీప్ కలిసి అమ్మవారి ఆలయం లో మంచి నీటి సదుపాయం కొరకు పది వేల రూపాయలను విరాళంగా ఆలయ కమిటీ చైర్మన్ గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు కు అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ , పడాల అప్పల నాయుడు , ముమ్మిన రమణ బాబు (ఎంపీటీసీ) , జల్లి హరి ప్రసాద్ , పైలా కొండలరావు మాస్టర్ , పుట్టా మురళీ , పోతిన జగదీష్ , మజ్జి మహేష్ , అప్పాన నాయుడు , కలిమి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా కౌతాళంలో పవర్ ట్రాన్స్ ఫార్మర్ పనులు

### పనులను పరిశీపించిన డిఈ విజయ్

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**కౌతాళం, ఫిబ్రవరి24 (నవభూమి):** కౌతాళం సబ్ స్టేషన్ లో పవర్ ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతులు జరుగుతున్నాయి. కౌతాళంలో నిరంతర విద్యుత్ అంతరాయం లేకుండా ఉండటానికి కొత్త ట్రాన్స్ ఫార్మర్ అమర్చడం జరుగుతుందని విద్యుత్ శాఖ డీఈ విజయ్, ఏఈ నరసన్న తెలిపారు.ఈ మేరకు సోమవారం వారు పనులను పరిశీలించారు. మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1. గంట వరకు మరియు మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మరమ్మతులు ముగించే అంతవరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ నరసన్న తెలిపారు. మండల మరియు గ్రామ ప్రజలు సహకరించాలన్నారు. ఆయనతోపాటు లైన్మెన్ కరీం బాషా ,అలాగే టౌన్ లైన్మెన్ చెన్న బసవ స్వామి మరియు విద్యుత్ సబ్ స్టేషన్ ఆపరేటర్, ఎల్లప్ప ఉన్నారు.



### బిరియానిలలో రుచులకు మారుపేరు

# 'ఎస్ఎస్ఎ బిరియాని'

- 5 కేజీలు చికెన్ బిరియాని ఆర్డర్ ఇస్తే.. ఒకటిన్నర గంటల్లో అందిస్తాం
- ఆర్డర్ ఇస్తే.. రెండు గంటల్లో అందిస్తాం
- ఎస్ఎస్ఎ క్యాటరింగ్ అధినేత సయ్యద్ షబ్బీర్ అహ్మద్
- అట్టహాసంగా ఎస్ ఎస్ ఎ క్యాటరింగ్ ప్రారంభం






**నెల్లూరు,ఫిబ్రవరి 24,(నవభూమి)::** చికెన్,మటన్ బిరియానిలు కస్టమర్లు నచ్చే విధంగా రుచులకు మారుపేరు ఎస్ఎస్ ఎ బిరియాని ఎస్ఎస్ఎ క్యాటరింగ్ అధినేత సయ్యద్ షబ్బీర్ అహ్మద్ పేర్కొన్నారు.నెల్లూరు నగరంలోని అలంకార్ సెంటర్ దగ్గర నూతన ఎస్ ఎస్ ఎ క్యాటరింగ్ ప్రారంభానికి ఎస్ఎస్ఎ క్యాటరింగ్ అధినేత సయ్యద్ షబ్బీర్ అహ్మద్,సయ్యద్ మునాఫ్, సయ్యద్ మోయిన్,బంధుమిత్రులు పాల్గొని.. అట్టహాసంగా ఎస్ఎస్ఎ క్యాటరింగ్ ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఎస్ఎ క్యాటరింగ్ అధినేత సయ్యద్ షబ్బీర్ అహ్మద్ మాట్లాడుతూ నెల్లూరు నగరంలోని అలంకార్ సెంటర్ దగ్గర నూతన ఎస్ఎస్ఎ క్యాటరింగ్ ప్రారంభించామన్నారు.కస్టమర్లు రుచులు నచ్చే విధంగా మటన్,చికెన్ బిర్యానీలతోపాటు నాన్ వెజ్ క్యాటరింగ్ కూడా అందుబాటులోకి తీసుకొని వచ్చామన్నారు.అన్ని శుభకార్లకు,ఫంక్షన్లకు ఎస్ ఎస్ ఏ క్యాటరింగ్ అందుబాటులో ఉందన్నారు.5 కేజీల చికెన్ బిరియాని ఆర్డర్ ఇచ్చినవారికి ఒకటిన్నర గంటలో తయారు చేసి ఇస్తామని, అలాగే 5 కేజీల మటన్ బిరియాని ఆర్డర్ ఇచ్చిన వారికి రెండు గంటల సమయంలోనే తయారు చేసి ఇస్తామన్నారు.అలాగే నాన్ వెజ్ కూడా అందిస్తామన్నారు.అన్ని శుభకార్లకు,ఫంక్షన్లకు ఆర్డర్ ఇస్తే.. ఎక్కడికైనా ఎస్ ఎస్ ఏ క్యాటరింగ్ అందిస్తామన్నారు.ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గఫర్,జనార్ధన్,రాఘవేంద్ర,రాజు, షాబు,ఎస్ఎస్ ఎ క్యాటరింగ్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇళ్లు మంజూరు

- పీఎంఏవై 2.0 హౌసింగ్ డిమాండ్ సర్వేను వేగంగా పూర్తి చేయండి
- పీఎం సూర్యఘర్ యోజన పథకంపై అవగాహన కల్పించండి
- వడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఆనంద్




**నెల్లూరు,ఫిబ్రవరి 24,(నవభూమి)::** నెల్లూరు జిల్లాలో ఇల్లు లేని నిరుపేదలు ఎవరూ ఉండకూడదని,అర్హులైన పేదలందరికీ ఇల్లు మంజూరు చేయడమే లక్ష్యంగా పీఎంఏవై 2.0 డిమాండ్ సర్వేను వేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో ఉపాధిహామీ,హౌసింగ్,ఐటీడీఏ,ఆర్డబ్ల్యూఎస్, ఎంఎస్ఎంఈ సర్వే,పిఎం సూర్యఘర్ యోజన పథకం అమలు మొదలైన అంశాలపై సబ్‌కలెక్టరు, ఆర్డీవోలు,మున్సిపల్ కమిషనర్లు,ఎంపిడీవోలు, తహశీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇల్లు లేని పేదలు ఎవరూ ఉండకూడదని లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇళ్లను మంజూరు చేస్తున్నాయని, ఈ గొప్ప అవకాశాన్ని నిరుపేదలందరూ వినియోగించుకునేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.పీఎంఏవై డిమాండ్ సర్వేలో ఇల్లు లేని నిరుపేదలందరిని కచ్చితంగా గుర్తించి వారికి ఇల్లు మంజూరు చేయాలని సూచించారు.అలాగే గతంలో ఇల్లు మంజూరై శిధిలావస్థకు చేరి,నివాసయోగ్యం కానీ ఇళ్లను కూడా గుర్తించి,ఆ వివరాలను హౌసింగ్ డిపార్ట్మెంట్ కు అందజేయాలని,వీరందరికీ కూడా నూతన ఇల్లు మంజూరయ్యేలా చర్యలు చేపడతామని చెప్పారు.జిల్లాలో ఉపాధిహామీ పనుల వేగం పెంచాలని,ప్రతిరోజూ లక్ష పనిదినాలు లక్ష్యంగా ఎంపిడివోలు, ఎపివోలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.చాలా మండలాలు ఉపాధి పనుల కల్పనలో ఇంకా వెనుకబడి వున్నాయని,ఉపాధిపనుల్లో నిర్లక్ష్యం ప్రదర్శినస్తున్న అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.సిసి రోడ్లు,కెటిల్ షెడ్ల నిర్మాణ పనులను ముమ్మరంగా చేపట్టాలన్నారు.ఆధార్ కార్డులు లేని గిరిజనులకు బర్త్ సర్టిఫికెట్లు ఇప్పించి ఆధార్ కార్డులను మంజూరు చేయాలని,ఈ ప్రక్రియ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తాసిల్దార్లు ఎంపీడీవోలకు సూచించారు.పిఎం సూర్యఘర్ యోజన పథకంపై పూర్తిస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.రిజిస్ట్రేషన్, వెండర్ సెలక్షన్, సోలార్ ప్యానల్ ఇన్‌స్టాలేషన్,సబ్సిడీ మొదలైన దశలను పక్కాగా అమలు చేయాలన్నారు.పీఎం సూర్యఘర్ యోజన పథకం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న లబ్ధిదారులందరికి కూడా వెంటనే సోలార్ ప్యానల్స్ అమర్చేందుకు చర్యలు వేగవంతం చేయాలన్నారు. గ్రామ వార్డు సచివాలయం పరిధిలో ఎం ఎస్ ఎం ఈ సర్వేను పూర్తి చేసేందుకు ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.జాయింట్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.రీ సర్వే, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలు రీఓపెన్ అవుతున్నాయని,వీటిని రీఓపెన్ కాకుండా సక్రమంగా పరిష్కరించాలని సూచించారు. మ్యూటేషన్లు,పట్టా సబ్ డివిజన్లు,ఆన్‌లైన్ ఎఫ్ లైన్ సర్వే మొదలైన రెవెన్యూ దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్సులో జడ్పీ సీఈవో విద్యారమ,హౌసింగ్,డ్వామా పిడిలు వేణుగోపాల్,గంగా భవాని,విద్యుత్,ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈలు విజయన్,వెంకట రమణ,ఐటీడీఏ పీవో మల్లికార్జున్ రెడ్డి,డిపిఓ శ్రీధర్ రెడ్డి,సమగ్ర శిక్ష ఏపీసి వెంకటసుబ్బయ్య,తదితరులు పాల్గొన్నారు.



# టౌన్ బ్యాంకు డైరెక్టర్ కదిరికోట షాలేముకు ఘనసన్మానం

### ఎమ్మెల్యే బీవీకి కృతజ్ఞతలు తెలిపిన :కదిరికోట షాలేము



**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 24(నవ భూమి):** పట్టణంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందినటు వంటి కదిరికోట షాలేముకు నామినేటెడ్ పదవి ఇవ్వడం వలన ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు డైరెక్టర్ కదిరికోట షాలేము ను నియమించినందుకు పట్టణంలో తండ్రి కుమారా పరిశుద్ధాత్మ మందిరం వారు కదిరికోట షాలేము కు శాలువా కప్పి,పూలమాలవేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను సన్మానించిన సంఘం వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నా వంతుగా ప్రతి ఒక్కరికి సహాయ, సహకారాలు అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు,సంఘ పాస్టరు యెహొషువ,సంఘస్తులు అశోక్,అనూష,ఆనందు, తదితరులు పాల్గొన్నారు.

# 26 నుంచి మార్చి ఒకటి వరకు ఏఎస్ఆర్ వాలీబాల్ టోర్నమెంట్ విజయవంతం చేయండి



**ఉప్పలగుప్తం (నవభూమి)** ఉప్పలగుప్తం మండలం, మహాశివరాత్రి పర్వదిన ఉత్సవాలు సందర్భంగా గొల్లవిల్లిలో అరిగెల శ్రీరంగయ్య వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా మెన్స్ డే అండ్ నైట్ వాలీబాల్ పోటీలు జరుగుతాయని రాష్ట్ర కార్య నిర్వాక కార్యదర్శి మెట్ల రమణబాబు అన్నారు. స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం సోమవారం జరిగింది. ఈ వాలీబాల్ పోటీలలో పలు రాష్ట్రాల నుండి క్రీడాకారులు పాల్గొనను న్నారని ఆయన తెలిపారు. అలాగే ఉప్పలగుప్తం మాజీ జెడ్పిటిసి, టోర్నమెంట్ కమిటీ అధ్యక్షులు దేశంశెట్టి వెంకట లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ గొల్లవిల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 26వ తేదీ నుండి మార్చ్ 1వ తేదీ వరకు వాలీబాల్ పోటీలు జరుగుతాయని, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యే, ప్రముఖులు పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో అముడా ఛైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, వేగిరాజు వెంకటరాజు, వాలీబాల్ సలహాదారులు అరిగెల నానాజీ, ఉపాధ్యక్షులు మద్దింశెట్టి సురేష్, వాలీబాల్ కార్యవర్గ సభ్యులు చిక్కం కాసు,ఆకుల సూర్య నారాయణ మూర్తి,గుత్తాల సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.



### టిడ్కో గృహాల లబ్ధిదారుల

# సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**◆ ఓబిసి మోర్చా జోనల్ ఇంచార్జ్ ముక్కు రాధాకృష్ణ గౌడ్**




**నెల్లూరు,ఫిబ్రవరి 24,(నవభూమి)::**భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో టిడ్కో గృహాల లబ్ధిదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి అని కోరుతూ నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా రాష్ట్ర జోనల్ ఇంచార్జ్ ముక్కు రాధాకృష్ణ గౌడ్ మాట్లాడుతూ నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో అల్లీపురం,వెంకటేశ్వరపురం అక్కచెరువుపాడు,కల్లూరు పల్లి హౌసింగ్ బోర్డ్ తదితర ప్రాంతాల్లో 46వేలకు పైగా టిడ్కో గృహాలను నిర్మించడం జరిగిందని,అయితే గత ప్రభుత్వంలో అనేకమంది లబ్ధిదారులు తమకు కేటాయించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను తిరిగి వెనకకు ఇచ్చేస్తూ.. తాము కట్టినటువంటి నగదును తిరిగి ఇవ్వాలని కోరుతూ అనేకసార్లు కార్పొరేషన్ చుట్టూ,జిల్లా కలెక్టర్ కార్యాలయం చుట్టూ వందలాదిమంది లబ్ధిదారులు తిరుగుతూ వినతి పత్రాలు సమర్పిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు.లబ్ధిదారులను ముప్పతిప్పలు పెడుతున్నారని,దానిని తాము చూస్తూ ఊరుకోమని,లబ్ధిదారుల పక్షాన నిలబడి వారికి న్యాయం చేసే వరకు ఉద్యమిస్తామన్నారు. అలాగే ఇప్పటికే సింగల్ బెడ్ రూమ్ ఫ్లాట్ లను అందరికీ ఇచ్చేమని చెబుతున్నటువంటి అధికారులు వాటిలో ఐదు పర్సెంట్ నివాసాల్లో కూడా ఇప్పటికీ లబ్ధిదారులు నివాసం ఉండకపోవడం ఆశ్చర్యాన్ని కలిగి చేస్తుందని ఉన్న లబ్ధిదారులకు ఎటువంటి కనీస సదుపాయాలు కల్పించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నటువంటి అధికారులు ప్రజాప్రతినిధులకు ఇది మంచి పద్ధతి కాదని హితవు పలికారు.అయితే టిడ్కో హౌసెస్ లో వేలాదిగా లబ్ధిదారులు డబల్ బెడ్ రూమ్ ఫ్లాట్ లకు అప్లై చేసుకుని ఇప్పటికీ వాటిలో గృహప్రవేశాలు జరగనప్పటికీ బ్యాంకు వారు మాత్రం ఆయా లబ్ధిదారులకు ఈఎంఐలు పంపిస్తూ వేధింపులకు గురి చేయడం ఎంతవరకు సబబు అని ఇటు ఇళ్లలో నివాసం లేకుండానే బ్యాంక్ అధికారులు పంపిస్తున్నటువంటి నోటీసులకు ఏమి సమాధానం చెప్పాలో తెలియని పరిస్థితిలో ఒకవైపు ఉంటే మరోవైపు ఇతర చిన్నచిన్న లోన్స్ ను పొందాలంటే ఆయా బ్యాంకులకు వెళ్లినప్పుడు సిబిల్ స్కోర్ లేదని సాకు చూపించి లబ్ధిదారులకు ఎటువంటి సహాయ సహకారాలు అందని పరిస్థితి ఏర్పడిందన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్,కార్పొరేషన్ కమిషనర్, బ్యాంకు అధికారులు,ఎమ్మెల్యేలు,మంత్రులు సమావేశాన్ని ఏర్పాటు చేసి లబ్ధిదారులు పడుతున్నటువంటి కష్టనష్టాలను వెంటనే పరిష్కారం చూపించాలని,ఇప్పటికే గృహప్రవేశాలు చేసి ఎటువంటి కనీస వసతులు లేకుండా ఇబ్బందులు పడుతున్నటువంటి లబ్ధిదారులకు కరెంటు,మంచినీటి వసతి,డ్రైనేజీ సదుపాయం గ్రీనరీ అలాగే సచివాలయాలు,స్కూల్స్,పి హెచ్ సి, అంగన్వాడి సెంటర్లను తక్షణమే ఏర్పాటు చేయాలని,సిటీ బస్సులు,ఆర్టీసీ బస్సులు తదితర రవాణా సదుపాయాలను సైతం అక్కడికి ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఓబిసిమోర్చా రాష్ట్ర నాయకులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

### బాలల రక్షణ, సంరక్షణపై

# అధికారులు దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి**



బాపట్ల - నవ భూమి : బాలలు స్వేచ్ఛగా జీవించే హక్కు కల్పించడం కొరకు అనేక చట్టాలు ఉన్నాయని కలెక్టర్ చెప్పారు. చట్టాల అమలులో అధికారులు నిర్లిప్తంగా ఉండరాదని సూచించారు. 18 సంవత్సరాలలోపు బాలలు సంరక్షణకు ప్రాథమికంగా తీసుకోవలసిన అంశాలపై అవగాహన, శిక్షణా కార్యక్రమాలు ఉంటాయన్నారు. అధికారులు అవగాహన పొందినప్పుడే క్షేత్రస్థాయిలో చట్టాలను సమర్ధంగా అమలు చేయవచ్చన్నారు. విపత్తుల సమయంలో బాల బాలికలు, మహిళల ప్రాణ నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత ఐ సి పి ఎస్ దేనన్నారు. బాలలు మానసికస్థైర్యాన్ని కోల్పోకుండా అవగాహన కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అలాగే విపత్తు సమయాలలో మహిళలను సంరక్షించడం మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులపై ఉందన్నారు. ముఖ్యంగా ప్రాణ నష్టం జరగకుండా తీసుకోవలసిన అంశాలపై శిక్షణ ఉంటుందన్నారు. ఐ సి పి ఎస్ సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ప్రధానమంత్రి కిసాన్ బీమాలో రైతుల పేర్లను నమోదు చేయించాలని కలెక్టర్ తెలిపారు. తదుపరి వ్యవసాయ శాఖ అధికారులతో ఆయన ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. జిల్లాలో 1.38 లక్షల మంది రైతులను నమోదు చేయించాలని లక్ష్యం కాగా ప్రస్తుతం 1.18 లక్షల మంది రైతుల పేర్లను మాత్రమే చేర్చడం ఏమిటని ప్రశ్నించారు. మిగిలిన రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతు సేవా కేంద్రాలలో నమోదు ప్రక్రియ జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో రైతులను చైతన్య పరచడంతోపాటు సభ్యత్వ నమోదు వేగంగా పూర్తయ్యేలా వ్యవసాయశాఖ, రెవెన్యూ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రైతు సేవా కేంద్రాలలో సిబ్బంది సహకారం తప్పనిసరిగా ఉండేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఐ సి పి ఎస్ డి సి పి ఓ పురుషోత్తం, వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పెదకాకాని విద్యుదాఘాతం ఘటనపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ దిగ్భ్రాంతి



**అమరావతి , ఫిబ్రవరి 24 (నవభూమి)** గుంటూరు జిల్లా పెదకాకాని విద్యుదాఘాతం ఘటన పై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చనిపోయిన నలుగురు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ ప్రమాద ఘటన పై స్థానిక శాసన సభ్యులు ధూళిపాళ్ల నరేంద్రతో పాటు స్థానిక అధికారులతో కూడా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ మేరకు మంత్రి గొట్టిపాటి రవి హామీ ఇచ్చారు. కరెంట్ కు సంబంధించిన పనులు చేసేటప్పుడు ప్రజలు జాగ్రత్త వహించాలి మంత్రి విజ్ఞప్తి చేశారు. ముందస్తుగా స్థానికంగా ఉండే విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అధికారులకు సరైన సమయంలో సమాచారం అందించడం కారణంగా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.

# దోమల బెడద నుండి కాపాడండి

### పరమేశ్వరి నగర్ ప్రాంతవాసి షణ్ముగం

### దోమల బెడద నుంచి కాపాడాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతి



**నెల్లూరు,ఫిబ్రవరి 24,(నవ భూమి)::** నెల్లూరు నగరంలోని పరమేశ్వరి నగర్ ప్రాంతంలో ఉన్న శ్రీ కృష్ణ ధర్మరాజు దేవస్థానంకు సంబంధించిన ఖాళీ స్థలంలో మురికి నీరు చేరి.. ప్రతిరోజు దోమల బెడదతో సతమతమవుతున్నామని.. దోమల బెడద నుంచి కాపాడాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ కు పరమేశ్వరి నగర్ ప్రాంత వాసులు అందరూ కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పరమేశ్వరి నగర్ ప్రాంత వాసి షణ్ముగం మాట్లాడుతూ నెల్లూరు నగరంలోని పరమేశ్వరి నగర్ ప్రాంతంలో శ్రీ కృష్ణ ధర్మరాజు దేవస్థానానికి సంబంధించిన 2.02 ఎకరాల విస్తరణ కలిగిన ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు మొలచి,మురికి నీరు నిల్వచేరి.. దుర్వాసన వెదజల్లుతుందని.. అటువైపు వెళ్లాలంటే ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. దోమల బెడద వల్ల స్థానిక ప్రజలందరూ సరిగ్గా నిద్ర కూడా పోవడం లేదన్నారు.అంతేకాకుండా పలు వ్యాధులతో బారిన పడుతున్నామన్నారు. ఇంకనైనా ఉన్నతధికారులు స్పందించి శ్రీకృష్ణ ధర్మరాజు దేవస్థానం స్థలాన్ని శుభ్రం చేయించి.. ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆ స్థలంలో పార్కును ఏర్పాటు చేసి.. దోమల బెడద నుంచి కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎం రామకృష్ణ,జి శ్రీరాములు,సయ్యద్ ముజీబ్ అహ్మద్,వై కార్తీక్,పరమేశ్వరి నగర్ స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మోటుపల్లిని పర్యాటక రంగంగా అభివృద్ధి చేస్తాం

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



**బాపట్ల - నవభూమి :** కాకతీయులు, చోళ్లు రాజుల నాటి అభయ శాసనాల భద్రత కొరకు మోటుపల్లిని పర్యాటక రంగంగా అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. మోటుపల్లిలోని వీరభద్రేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధిపై సంబంధిత అధికారులు, ఎన్జీవోలతో సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు కాకతీయ గణపతి దేవుని అభయ శాసనం, అన్న పోతారెడ్డి అభయ శాసనం, ప్రౌఢ దేవరాయల అభయ శాసనాలను భద్రపరుస్తామని కలెక్టర్ చెప్పారు. ఇందుకోసం దేవాలయం సమీపంలో మ్యూజియం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ ప్రాంతంలో శ్రీకృష్ణదేవరాయులకు ముందు కొండవీటి రాజుల శాసనాలు, కాకతీయుల నాటి శాసనాలు వెలుగులోకి వచ్చాయన్నారు. తవ్వకాలలో 13 చారిత్రాత్మక పంచ లోహ విగ్రహాల లభ్యం కాగా వాటిని విజయవాడ హైదరాబాద్ లోని నాంపల్లి స్టేట్ మ్యూజియంలో భద్రపరిచి విషయాలను ఆయన వివరించారు. వాటిని తప్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే విజయవాడలోని బాపూ మ్యూజియంలో భద్రపరిచిన వీరభద్ర స్వామి విగ్రహాన్ని మోటుపల్లకి తెప్పిస్తామన్నారు. మోటుపల్లి దేవస్థానంలో తమిళనాడు, సంస్కృతంలో లిఖితమైన అభయ శాసనాలను తెలుగులోకి అనువాదించి రాళ్లపై చెక్కిస్తామని కలెక్టర్ తెలిపారు. చారిత్రాత్మక సంపదను భద్రపరచడం, ప్రజలందరూ సందర్శించేలా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామన్నారు. పురావస్తు శాఖ పరిశోధకులు సహకారంతో పనులు చేయాలన్నారు.ఈ పనులను ఎన్జీవోల సహకారంతో తక్షణమే ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. శతాబ్దాల క్రితం సముద్ర వర్తకంపై రాజులు తీసుకున్న నిర్ణయాలు, బీమా సౌకర్యాలు, విధించిన పన్నులు వసూలపై ఆనాటి రాజుల శాసనాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, పురావస్తు శాస్త్రవేత్త జ్యోతి చంద్రమౌళి, మోటుపల్లి హెరిటేజ్ సొసైటీ కార్యదర్శి దశరథ రామిరెడ్డి, సభ్యులు ఓటుకూరి శ్రీమన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ మేనేజర్లతో ఎంపీడీఓ సమావేశం

### దరఖాస్తుల పరిశీలనపై విధి విధానాలను తెలియజేసిన ఎంపీడీఓ



**కౌతాళం, ఫిబ్రవరి24(నవభూమి):** కౌతాళం ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం జిల్లా బీసీ కార్పొరేషన్ సొసైటీ లిమిటెడ్ , క్రింద వివిధ రుణముల కొరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించేందుకు కౌతాళం మండలంలోని వివిధ బ్రాంచ్ మేనేజర్ల తో విధివిధానాలపై సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో సుబ్బరాజు, విస్తరణ అధికారి (పిఆర్అండ్ ఆర్డి) యోగేశ్వర్ రెడ్డి, కార్యాలయపు పరిపాలనా అధికారి సత్యన్న, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్లు హాల్వి ఉరుకుంద , బదినేహాల్ , యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉరుకుంద , స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫీల్డ్ ఆఫీసర్ మరియు కెనరా బ్యాంక్ ఆనంద రెడ్డి, గోపీనాథ్, ధనుంజయ, రామకృష్ణ, రవికుమార్, సద్దాం అలీ, కంప్యూటర్ ఆపరేటర్ సలీం భాషా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుబ్బరాజు మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ కింద లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్న వాటిని ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు మంగళవారం ఉదయం 10 గంటలకు కౌతాళం ఎంపీడీవో కార్యాలయం నందు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. అన్ని పత్రాలను పరిశీలించి అర్హులనీ గుర్తించాలన్నారు.

# ఆంధ్రా షెల్లి దేవులపల్లి !

**బాపట్ల, ఫిబ్రవరి 24 (నవభూమి)** “ నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు నా ఇచ్ఛయే గాక నాకేటి వెరపు” అంటూ నాటి సాహితీవేత్తలు ఎంతగా విమర్శించినా విద్వేషించినా ఏ మాత్రం వెరవక భావ కవిత్వ ప్రచారానికి కృషి చేసిన భావ కవితా వైతాళికులు దేవులపల్లి కృష్ణశాస్త్రి అని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ కొనియాడారు. బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జరిగిన దేవులపల్లి కృష్ణశాస్త్రి 45 వ వర్ధంతి సభకు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు. కృష్ణశాస్త్రి కృష్ణపక్షం, ఊర్వశి, అమృత వీణ వంటి అద్భుతమైన రచనలు చేశారన్నారు .ప్రజా కవి డాక్టర్ ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ కృష్ణశాస్త్రి గొప్ప సంఘసంస్కర్త అని అన్నారు. వేశ్యా వివాహాలు జరిపించారు అని అన్నారు . అంటరాని తనం నిర్మూలనకు కృషి చేశారన్నారు. సాహితీ భారతి ఉపాధ్యక్షులు మర్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ కళా ప్రపూర్ణ , పద్మభూషణ్, సాహిత్య అకాడమీ అవార్డు లతో దేవులపల్లి సన్మానింపబడ్డారని అన్నారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ దేవులపల్లి ఇది మల్లెల వేళయనీ, ప్రతీ రాత్రి వసంత రాత్రి ,రానిక నీకోసం సఖీ, ఆకులో ఆకునై ,జయ జయ ప్రియ భారతి, పాడనా తెనుగు పాట, ఘనా ఘన సుందరా, వంటి అద్భుత గీతాలు రచించి తెలుగు సినీ సాహిత్యాన్ని సుసంపన్నం చేశారన్నారు. సాహితీ భారతి సభ్యులు డి శామ్యూల్ మాట్లాడుతూ తెలుగు సినీ సాహిత్యానికి కావ్య గౌరవాన్ని ఆపాదించిన కవి దేవులపల్లి అని ప్రశంసించారు . ఈ సభలో ఎం జాకబ్ కస్తూరి శ్రీనివాసరావు బొడ్డుపల్లి శ్రీరామ చంద్ర మూర్తి తదితరులు దేవులపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.



# అన్నవరపు ఆనంద కిషోర్‌కు ఎమ్మెల్సీ ఓటు వేసి గెలిపిద్దాం



**బాపట్ల - నవభూమి :** గుంటూరు కృష్ణా పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న అన్నవరపు ఆనందకిషోర్‌కు ఓటు వేసి గెలిపించాలని బాపట్ల నియోజకవర్గంలో యువనేత గొవతోటి విజయ్ ఆధ్వర్యంలో గత కొన్నిరోజులుగా విస్తృత ప్రచారం జరుగుతుంది. ఈ సందర్భంగా స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి అన్నవరపు ఆనంద్‌కిషోర్ బాపట్లలో పలు ప్రాంతాల్లో పట్టభద్రులను కలిసి ఓటు అభ్యర్థించారు. సమాజంలో అణగారిన ప్రజల తరుపున వివక్షకు గురవుతున్న ప్రజల గొంతుకగా దశాబ్ధాలుగా ఉద్యమాలు చేస్తున్న అన్నవరపు కిషోర్‌కు మద్దతుగా నిలవాలని గోవతోటి విజయ్ సూచించారు. ఉన్నత విద్యావంతుడిగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విధ్యార్థి నాయకుడిగా యవతలో చైతన్యం తెచ్చిన అన్నవరపు కిషోర్‌ను చట్టసభలకు పంపించుకుని మన హక్కుల కోసం పోరాటం చేసుకోవాల్సిన ఆవశ్యతక ఉందన్నారు. ఈ నెల 27వ తేదీన జరగనున్న పట్టభద్రుల ఎన్నికలలో తొలి ప్రాధన్యత ఓటును నాలుగు సంఖ్యను గుర్తించి అన్నవరపు కిషోర్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అన్నవరపు కిషోర్ గెలుపు సామాన్యుడి గెలుపుగా చాటిచెప్పేందుకు మనమంతా సిద్దంగా ఉండాలన్నారు.

# పట్టపద్దుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం అమలాపురం ఆముడ చైర్మన్ స్వామి నాయుడు



**కాకినాడ (నవభూమి)** కాకినాడ ఎమ్మెల్సీ ఎన్నికల పరి శీలకుడు అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ స్వామి నాయుడు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపు నకు కాకినాడలో కొన్ని ప్రాంతాల్లో తిరిగి గ్రాడ్యుయేట్ ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొన్నారు.ఈ ప్రచారంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులుదేశం శెట్టి లక్ష్మీనారాయణ, నల్లా చిట్టి బాబు పాల్గొన్నారు.

# నేడు ఇస్లాం పేటలో దోస్తీ ఫౌండేషన్ ఉచిత మెడికల్ క్యాంప్

### దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ మహబూబ్




**ఒంగోలు, ఫిబ్రవరి 24 (నవభూమి)** ఒంగోలు నగరం లోని ఇస్లాం పేట మక్కా మస్జీద్ ఎదురుగా వున్న కమ్యూనిటీ హాలులో దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో ఆస్టర్ రమేష్ (సంఘమిత్ర ) హాస్పిటల్స్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నెల 25 వ తేదీన మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే ఈ క్యాంపులో 5గురు స్పెషలిస్టు వైద్య నిపుణులు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేయడం జరుగుతుంది. ఈ క్యాంపులో పాల్గొను వైద్యులు .డా. పీ. వెంకట రవీంద్రా రెడ్డి,(ఎముకలు, కీళ్ళ వ్యాధుల నిపుణులు) డా. కార్తిక్ కామని (జనరల్ వైద్య నిపుణులు) డా. జహంగీర్ సుల్తాన్(శ్వాస కోశ వైద్య నిపుణులు) డా. జీ. స్నేహ ప్రియ( స్త్రీ మరియు ప్రశూతి వైద్య నిపుణులు) డా. దీప్తి నల్లూరి(చిన్న పిల్లల వైద్య నిపుణులు) ఈ శిబిరంలో బీపీ, షుగర్, ఎముకలకు సంబందించిన పరీక్షలు నిర్వహిస్తారు. కనుక ఇస్లాం పేట ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మనవి.